అధికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

'ప్రజాపాలన' డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మహదేవపూర్ (కాటారం), జనవరి 7 : 'ప్రజాపాలన' దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్ డేటా ఎంట్రీని త్వరగా పూర్తిచేయాలని జయశంకర్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ డేటా ఎంట్రీ తీరును ఆయన పరిశీలించారు. ఈనెల 17వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ఏ సమ్మయ్య, రాజ్‌కుమార్, సతీశ్, రాజు, దామోదర్ రెడ్డి, అంజలిరెడ్డి, సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ సాయి పాల్గొన్నారు. కాటారంలో జరుగుతున్న ప్రజాపాలన డేటా ఎంట్రీని ఎంపీడీవో శంకర్‌నాయక్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

చిత్ర కళాకారులకు అండగా నిలవాలి

రేగొండ, జనవరి 7: రాష్ట్ర ప్రభుత్వం చిత్ర కళాకారుల కుటుంబాలకు అండగా ఉండాలని ఆర్టిస్ట్ అసోసియేషన్ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు దొడ్డు శ్రీనివాస్ కోరారు. మండలంలోని కొడవటంచ దేవాలయ ఆవరణలో జిల్లా ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వృద్ధ ఆర్టిస్ట్స్‌కు పెన్షన్, హెల్త్ ఇన్సూరెన్స్, ఆరోగ్యశ్రీ వంటివి వర్తింపజేయాలని కోరారు. ఆర్టిస్ట్‌లు తిరుణహరి, శ్రీనివాస్, చందర్, రాజు, చందు, ఓంకార్, తిరుమలేశ్, రామ్మోహన్‌చారి, రాజు, శంకర్, మల్లి, నరేశ్, మణి, తిరుపతి, అశోక్, రవి, సుమన్, రామచందర్, ఆంజనేయులు, లక్ష్మణ్, రవీందర్ పాల్గొన్నారు.



డప్పు కళాకారులకు డప్పులను అందజేస్తున్న చాగర్ల శ్రీలత, అశోక్ పటేల్ దంపతులు

కోల జనార్దన్ జ్ఞాపకార్థం డప్పుల బహూకరణ

గణపురం, జనవరి 7: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, గణపురం మాజీ సర్పంచ్ దివంగత నేత కోల జనార్దన్ పటేల్ జ్ఞాపకార్థం ఆయన కోడలు చాగర్ల శ్రీలత, అశోక్ పటేల్ దంపతులు హరిజన కాలనీకి చెందిన కళాకారులకు 12 డప్పులను ఆదివారం బహూకరించారు. కోల జనార్దన్ పటేల్ కుమారుడు కోల చిరంజీవి పటేల్, కాపు సంఘం మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్, నాయకులు తడుక శ్రీధర్, మాజీ సర్పంచ్ కట్ట శంకర్, ముప్పిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కోల జనార్దన్‌కు ఎమ్మెల్యే నివాళి

గణపురం, జనవరి 7: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోల జనార్దన్ పటేల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం దశదినకర్మ జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని, జనార్దన్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ దేవేందర్ తండ్రి సంవత్సరీకంలో పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూడపాక శంకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రేపాక రాజేందర్, మండల కో ఆప్షన్ మెంబర్ చోటేమియా, మాజీ ఎంపీపీ నారాయణగౌడ్, రాజమౌళి, కృష్ణ, మహేశ్, దుర్గయ్య, నరసింహస్వామి, శివ, రక్షిత్, వరుణ్, సమీర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఆటోడ్రైవర్ ఆత్మహత్య

కృష్ణకాలనీ, జనవరి 7: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు గడ్డిగానిపల్లికి చెందిన ఆటోడ్రైవర్ ఆదివారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన జడల రాజబాబు(32) ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామంలో ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. కొద్ది రోజులుగా ఆమె మాట్లాడకపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి రాయమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929.
NTW-5683

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ

బండ్ల గణేశ్‌కు స్వాగతం పలుకుతున్న పూజారులు

సండే సందడి

- రామప్పలో పర్యాటకుల కోలాహలం
- మల్లూరులో భక్తుల పూజలు
- తరలివచ్చిన ప్రముఖులు

వెంకటాపూర్ : రామప్పలో విద్యార్థుల సందడి

వెంకటాపూర్/ మంగపేట/ తాడ్వాయి జనవరి 7 : రామప్ప, మేడారం, మల్లూరులో పర్యాటకులు, భక్తులు సందడి చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. రామప్ప రామలింగేశ్వరుడికి పూజరులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ రామప్పను సందర్శించారు. ఆయన వెంట నాయకులు నాగరాజు, నర్సయ్య, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు. మంగపేట మండలం మ ల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహ స్వామికి అర్చకులు తిలతైలాభిషేకం చేసి, పట్టు వస్త్రాలు, పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా చింతామణి జలపాతాన్ని సందర్శించారు. అనంతరం గర్భగుడికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

తల్లులను దర్శించుకున్న ప్రముఖులు ..

మేడారం సమ్మక్క-సారలమ్మను సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్, ట్రాన్స్ కో డైరెక్టర్ మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి అమ్మవార్ల పూజారులు, దేవాదాయశాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గద్దెలపై పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బండ్ల గణేశ్ వెంట కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఉన్నారు.

పది మీటర్లు.. రూ.25 లక్షలు

- తాత్కాలికంగా ఊరట్టం లోలెవల్ కాజ్‌వే పనులు
- లాభమున్న పనులకే నిధులు కేటాయిస్తున్న అధికారులు

కొనసాగుతున్న ఊరట్టం లోలెవల్ కాజ్‌వే పనులు

తాడ్వాయి, జనవరి 7 : మేడారం మహా జాతర పనుల్లో గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారు. శాశ్వత నిర్మాణాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం చెప్తున్నా స్వలాభానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఊరట్టం లోలెవల్ కాజ్‌వే వద్ద తాత్కాలిక రహదారి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ చేపట్టకుండానే నా మినేటెడ్‌గా పనులు చేస్తున్నారు. కేవలం 10 మీటర్ల మేర మరమ్మతు పనులకు రూ.25 లక్షలు కేటాయించారు. శనివారం పనులను కూడా ప్రారంభించారు.కాగా, కాం ట్రాక్టర్లకు లబ్ధి చేకూరేలా అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జంపన్నవాగులో ఇసుక లెవలింగ్ పనులు ప్రారంభం

ఇసుకను లెవలింగ్ చేస్తున్న డోజర్లు

తాడ్వాయి, జనవరి 7 : జంపన్నవాగులో ఇసుక లెవలింగ్ పనులను ఆదివారం ఇరిగేషన్‌శాఖ అధికారులు ప్రారంభించారు. ఫిబ్రవరి 21 నుంచి నాలుగు రోజుల పాటు సమ్మక్క-సారలమ్మ మహాజాతర జరుగనుండగా భక్తులు స్నానాలు ఆచరించేందుకు వీలుగా నీరు సమాంతరంగా ప్రవహించేందుకు ఇసుక లెవలింగ్ పనులను చేపట్టారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఇసుక మేటలు వేయడంతో నీరు ఒకవైపుగా ప్రవహిస్తున్నది. స్నానఘట్టాలకు రెండు వైపులా నీరు ప్రవహించేలా పనులను చేపట్టారు.

తాత్కాలిక పార్కింగ్ స్థలాల ఏర్పాటు

మహాజాతర సమీపిస్తుండడంతో పోలీస్ అధికారులు తాత్కాలిక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల వద్ద వాహనాల రద్దీ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు. సీఐ శంకర్ ఆధ్వర్యంలో జంపన్నవాగు, పలు ప్రాంతాల్లో వాహనాలు నిలిపేలా దారులను ఏర్పాటు చేస్తున్నారు.

సమ్మక్క బరాజ్ వద్ద 80 మీటర్లకు చేరుకున్న నీటిమట్టం

కన్నాయిగూడెం, జనవరి 7 : సమ్మక్క బరాజ్ (తుపాకులగూడెం)వద్ద రెండు గేట్లు తెరిచిఉండగా ఆదివారం ఒక గేట్‌ను బంద్ చేశారు. బరాజ్ వద్ద నీటిమట్టం 80 మీటర్ల ఎత్తుకు ఉండేలా ఆపరేట్ చేస్తున్నామని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఒక గేట్ ద్వారా7,225 క్యూసెక్కుల నీటిని దిగువకు పంపిస్తున్నట్లు తెలిపారు.

కాళేశ్వరంలో భక్తుల సందడి

కాళేశ్వరం, జనవరి 7 : శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కాళేశ్వరానికి వచ్చి గోదావరిలో దీపాలు వదిలారు. ఆలయానికి వచ్చి కొందరు శని, కాలసర్ప పూజలు చేశారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి అభిషే కాలు చేశారు. వివిధ పూజల ద్వారా రూ.3.50లక్షల ఆదాయం వచ్చింది.

అయ్యప్ప స్వామివారికి అభిషేకం చేస్తున్న భక్తులు

ఘనంగా అయ్యప్ప పడిపూజ

కృష్ణకాలనీ, జనవరి 7: జయశంకర్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప సహస్ర లింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మహా పడిపూజ ఘనంగా జరిగింది. స్థానికులైన చల్లా సావిత్రి, శ్రీనివాస్‌రెడ్డి దంపతుల ఆధ్వర్వంలో ఆలయ ప్రధాన అర్చకుడు కుదురుపాక కృష్ణమాచార్యులు, పూజారి విష్ణుశాస్త్రి వేద మంత్రోచ్చారణలు, భక్తుల సంకీర్తనల మధ్య జరిగింది. అయ్యప్పస్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అయ్యప్ప ఆలయ కమిటీ సెక్రటరీ రత్నం శివారెడ్డి, కోశాధికారి కోరె కుమారస్వామి, ఆలయ మాజీ అధ్యక్షుడు రమేశ్‌పటేల్, గురుస్వాములు నరేందర్, భాగవతం వీరస్వామి, ప్రభాకర్, రాజు, సిరిమిళ్ల శ్రీనివాస్, వెంకటస్వామి పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

గణపురం, జనవరి 7: కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గాంధీనగర్‌కు చెందిన కే మల్లయ్య ఆదివారం ఉదయం మండల కేంద్రం నుంచి బైక్‌పై స్వగ్రామానికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో గాంధీనగర్‌లో కారు ఢీ కొట్టింది. దీంతో అతడికి గాయాలయ్యాయి. స్థానికులు వరంగల్‌లోని దవాఖానకు తరలించారు.

జయశంకర్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరం

శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ, జనవరి 7: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన జయశంకర్ ఫౌండేషన్ అభినందించారు. కాగా, ఈ కంటి వైద్య శిబిరానికి 250 మంది హాజరయ్యారని, కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని ఈనెల 21న కరీంనగర్‌లో దవాఖానకు తీసుకెళ్లి చేయిస్తామని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయితి మారుతి తెలిపారు. ప్రముఖ్య వైద్యులు డాక్టర్ దత్త గౌడ్ వైద్య పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజేందర్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, వైస్ చైర్మన్ ఓరుగంటి సాగర్, సభ్యు లు కొత్తపల్లి రాజు, షంషీర్, పుల్ల మహేశ్, బల్ల సంతోష్, చింతకింది రాజు, బల్ల సంపత్ పాల్గొన్నారు.

రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లో 19,901 దరఖాస్తులు

రేగొండ, జనవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన'లో ఆరు గ్యారెంటీలకు రేగొండ, గోరికొత్తపల్లి మండలాల పరిధి 37 పంచాయతీల్లో 19,901 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సురేందర్‌గౌడ్ తెలిపారు. వీటిని ఆదివారం నుంచి డేటా ఎంట్రీ చేస్తున్నట్లుపేర్కొన్నారు. చెంచుపల్లి 71, గాంధీనగర్ 100, కొత్తపల్లి(బి) 117, రామగుండాలపల్లి 123, ఇజ్జయ్యపల్లి 210, పెద్దంపల్లి 212, కోనారావుపేట 269, నాగుర్లపల్లి 305, నారాయణపురం 283, రాజక్కపల్లి 406, గూడపల్లి 334, కొత్తపల్లిగోరి 1227, రే గొండ 1237, రేపాకపల్లి 400, లింగాల 470, ఆర్జీతండా 351, సుల్తాన్‌పూర్ 388, వేంకటేశ్వర్లుపల్లి 455, చెన్నాపురం 469, పోచంపల్లి 523, రాయపల్లి 458, రామాన్నగూడెం 453, దమ్మన్నపేట 668, దుంపిల్లపల్లి 535, రేపిరెడ్డిపల్లి 567, కొడవటంచ 565, జగ్గయ్యపేట 839, రేపాక 852, తిరుమలగిరి 1079, మడుత్తపల్లి 975, రంగయ్యపల్లి 702, భాగిర్ధిపేట 870, చిన్నకోడెపాక 891, దామరంచపల్లి 580, నిజాంపల్లి 610, కనిపర్తి 670, పోనగండ్లలో 640 దరఖాస్తులు వచ్చాయి.

మల్హార్: మండలంలో ప్రజాపాలన గ్రామసభల్లో 9107 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో నర్సింహమూర్తి తెలిపారు. మల్లంపల్లి జీపీలో 78, కొండంపేట 304, దుబ్బపేట 77, చిన్నతూండ్ల 297, ఇప్పలపల్లి 232, అడ్వాలపల్లి 226, తాడిచర్ల 2629, ఎడ్లపల్లి 443, కొయ్యూర్ 358, వల్లెంకుంట 696, పెద్దతూండ్ల 844, మల్లారం 1000, రుద్రారం 1107, నాచారం 389, అన్సాన్పల్లి 427 వచ్చినట్లు వివరించారు.

కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

విజయోత్సవ ర్యాలీ తీస్తున్న నాయకులు

కృష్ణకాలనీ, జనవరి 7 : సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, భూ పాలపల్లి బ్రాంచి కార్యదర్శి రమేశ్ అన్నారు. ఇటీవల సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలుపొందగా ఆదివారం జయశంకర్ భూ పాలపల్లి జిల్లా కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ ని ర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో పటాకులు కా ల్చారు. వారు మాట్లాడుతూ సింగరేణిలో గుర్తిం పు సంఘంగా 12 ఏండ్ల తర్వాత మళ్లీ ఏఐటీయూసీ గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. కార్మికుల సొంతింటి కల, నూతన బొగ్గుబ్లాకుల నిర్మా ణం వంటివి నెరవేరుస్తామన్నారు. ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం

కృష్ణకాలనీ, జనవరి 7: భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీకి చెందిన దేశెట్టి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆత్మీయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమృత వర్షిని స్వచ్ఛంద సేవా సంస్థ అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. కొమురయ్య కుమారుడు సదానందం, రాజేందర్, మనుమలు, మనుమరాళ్లు ప్రణీత్, కావ్య, కావేరి, అపూర్వ అన్నదానం చేశారు. జిల్లా అధ్యక్షుడు బయ్యన మహేందర్, ప్రధాన కార్యదర్శి మాటూరి క్రాంతి కుమార్, సహాయ కార్యదర్శి కర్రె శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బొగ్గులవాగు ప్రాజెక్టు నీటి విడుదల

మల్హార్, జనవరి 7: మండలంలోని ఎడ్లపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న మ ధ్యతరహా బొగ్గులవాగు ప్రాజెక్టు ఆయకట్టు యాసంగి పొలాల సాగు కోసం ఎంపీపీ చింతలపల్లి మలహాల్ రావు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పరిధిలో అధికారులు తైబంది ఖరారు చేసిన వరకే పొలాలు నాట్లు వేసుకోవాలని సూచించారు. సర్పంచ్ జనగామ స్వర బాపు, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, సమ్మయ్య, ఇరిగేషన్ డీఈ సతీశ్, ఏఈ రాజేశ్ పాల్గొన్నారు.

సుధాకర్ సేవలు అభినందనీయం

మొగుళ్లపల్లి, జనవరి 7: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న గుండేటి సుధాకర్ సేవలు అభినందనీయమని ఎస్సై జాడి శ్రీధ ర్ అన్నారు. సుధాకర్ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఉత్తమ సేవా పతకాన్ని అందజేసింది. ఈమేరకు ఆదివారం ఎస్సై, పోలీసు సిబ్బంది ఆయన్ను స్టేషన్‌లో శాలువాలు, పూలమాలతో సత్కరించారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

మల్హార్ : అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల/మల్హార్/మహదేవపూర్, జనవరి 7: అయోధ్య రాముడి పూజిత అక్షింతలను ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. చిట్యాల మండలం అందుకుతండాలో ముస్లింలకు సైతం శ్రీరాముడి ఫొటో అందించగా, జైశ్రీరాం అంటూ నినాదించారు. కమిటీ అధ్యక్షుడు కాసం రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా అక్షింతలు పంపిణీ చేశారు. నవాబుపేట శివాలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేసి ఇంటింటా పంపిణీ చేసి రామభక్తిని చాటారు. బానోత్ రాజ్‌నాయక్, దాసరి తిరుపతి, రఘుపతి, సుదర్శన్, రాఘవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, బొజ్జపల్లి రాజయ్య, చెక్క నర్సయ్య పాల్గొన్నారు. మల్హార్ మండలం తాడిచర్లలోని కొత్తపల్లి, బీసీ కాలనీ, తెనుగుపల్లిలో ఆదివారం అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. భజరంగ్ దళ్‌రాష్ట్ర కన్వీనర్ శివరాములు, గంగాధరి సమ్మయ్య, గ్రామస్తులు ఒల్లాల రమేశ్, కుక్కుడపు వెంకటేశ్వర్లు, బెజ్జం సతీష్, ఇందారపు రాములు, రావుల ఆంజనేయులు, రవికుమార్, కేసారపు నరేశ్, అల్లం కిరణ్ ఉన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంతోపాటు మండలంలోని బ్రాహ్మణపల్లి బీసీ కాలనీలో భక్తులకు ఇంటింటా అక్షింతలు పంపిణీ చేశారు. వీహెచ్‌పీ సభ్యులు, యువకులు కూరతోట కృష్ణమూర్తి, తడకల మురళి, మెరుగు నరసింహాస్వామి, నరేశ్, సింగిరెడ్డి రమేశ్‌రెడ్డి, రాజు, రమేశ్‌చారి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు

ఏటూరునాగారం: ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామజన్మ భూమి సేవక్ దామరాజు సమ్మయ్య తెలిపారు. ఆదివారం రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అక్షింతల పంపిణీలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 12 నుంచి అక్షింతలు అందచేస్తామని తెలిపారు. సమావేశంలో ఆలయ అర్చకులు నాగేశ్వర్‌రావు శర్మ, సూర్యనారాయణ శర్మ, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు వార్డు సభ్యులు రంజిత్, జాస్తి శ్రీకాంత్, నర్సింహారావు, యాదగిరి, మాధవ్, కాళ్ల రామకృష్ణ, రాజేశ్, ధీన బాంధవ స్వామి, కత్తెర శ్రీనువాస్, మైనర్ బాబు, పద్మ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌కు 21 మంది ఎంపిక

ఏటూరునాగారం, జనవరి 7 : భద్రాచలంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌కు మండల కేంద్రంలోని గిరిజన క్రీడా బాలుర పాఠశాల, కళాశాల నుంచి 21 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. మూడు రోజుల క్రితం మండల కేంద్రంలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని గురుకుల పాఠశాలలకు చెందిన ప్రాంతీయ స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌ను నిర్వహించారు. కాగా, ఇందులో స్థానిక గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థులు వివిధ ఈవెంట్లలో పాల్గొంటారని తెలిపారు. 8,9 తేదీల్లో భద్రాచలంలో రాష్ట్ర స్థాయి ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎల్ రామ్ చరణ్, వై రిషి, వీ వెంకటేశ్వర్లు, ఎల్ కార్తీక్, కే రాకేశ్, బీ శ్రీసాయి మనోజ్, బీ గణేశ్, ఎం ఆకాశ్, ఎం రమేశ్, శరత్, చలామణి కాంత్, బీ నందిరాం, ఎం వంశీ, జీ సునీల్, బీ వీరన్న, ఎం నిఖిల్, ఏ కార్తీక్, జీ ప్రభాస్, బీ మురళి, ఎన్ ఉదయ్‌లు ఎంపికైనట్లు రాజారాం తెలిపారు.

బాధితుడికి భారత జాగృతి ఆర్థిక సాయం

ములుగు రూరల్, జనవరి 7 : రోడ్డు ప్రమాద బాధితుడికి భారత జాగృతి అండగా నిలిచింది. ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కుమార్ రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకొని చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పోరిక రవీందర్ ఆదివారం ప్రమాద బాధితుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కుమార్ భార్య, ఇద్దరు చిన్నారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. దాతలు ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని రవీందర్ కోరారు.

సమ్మక్కను సన్మానిస్తున్న మంత్రి సీతక్క

ఉత్తమ ఉపాధ్యాయురాలికి మంత్రి సీతక్క సన్మానం

ఏటూరునాగారం, జనవరి 7 : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు ఎంపికైన మండలకేంద్రానికి చెందిన పడిగ సమ్మక్కకు మంత్రి సీతక్క అవార్డు అందించి సన్మానించారు. హైదరాబాద్‌లోని జీవీఆర్ గార్డెన్స్‌లో ఆదివారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులను అందజేశారు. మండలకేంద్రంలోని నేతాజీ నగర్ మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న పడిగ సమ్మక్క ఎంపికయ్యారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, నిర్వాహకులు కొంగల వెంకట్ పాటు వీసం నర్సయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

మంగపేట, జ